THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 102011 | సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంవత్సరానికి 27-00
అర సంవత్సరానికి 14-00
మూడు నెలలకు 7-00
విడిగా పైసలు
ఆదివారం సంచిక 19 పైసలు
మూడు నెలలకు తక్కువ బిల్లు తీసుకోబడదు

సంపుటి: 19 సంచిక: 113 | హైదరాబాదు, బుధవారం 4-5-1966 | 4 పేజీలు 7 పైసలు

పర్క్ హర్రాజ్

తెలియజేయడము ఇదిగదా గుల్ మొహా పర్క్ హర్రాజ్ తేది: 5-5-66 న గంటలు 12 నకు కామారెడ్డి రేంజి స్థానిక ధర్మశాలయందు మరియు నిజామాబాద్ రేంజి స్థానిక మున్సిపల్ డాక్ బంగ్లాలో తేది: 7-5-66 తోబవ కమ్మర్ పల్లి రేంజి స్థానిక డాక్ బంగ్లాలో మే 9 వ తేదిన వేలము చేయబడును. ముస్తాబర్లు పై తేదీలలో హర్రాజీలో పాల్గొనగలరని కోరుకున్నాము. ఎక్కువ వేలము పాట పాడిన వారికి ఇవ్వబడును. డబ్బు మొత్తం వెంటనే చెల్లించవలెను.

ఇట్లు
బి. జగన్నాథ్ రెడ్డి & కంపెని
ముస్తాజర్

వాల్గోడు.

మేలరకం పరిపత్తనాలు, పరిశ్రమ సమస్యలు

చిన్న పత్రికలకు ప్రోత్సాహం

దివాకరు కమిటి సూచనలను అమలుజరుపదలచినట్లు

శ్రీ రాజబహదూర్ ప్రకటన

డెహ్రాడూన్, మే 8

చిన్న పత్రికలకు ప్రోత్సాహము కల్పించదలచిన ప్రభుత్వ వైఖరిని పెద్ద పత్రికలవారు అపార్థం చేసుకోనవసరం లేదని రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ రాజబహదూర్ అన్నారు.

స్థానిక ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ జాతీయ అవసరాల దృష్ట్యా చిన్న పత్రికలను ప్రోత్సహించవలసిన అవసరం ఏర్పడిందనీ ఈ విషయంలో దివాకరు కమిటి సూచనలమేరకే ఈ వైఖరిని తీసికొన్నామన్నారు.

చిన్నపత్రికలు వినియోగించుకొనుటకు వీలుగా ప్రత్యేకంగా సాయంత్రము వార్తాప్రసారాలు చేస్తామన్నారు

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కూడా చిన్నపత్రికలకు ఎలాట్ బ్లాకులను ఫొటోగ్రాఫులను విరివిగా ఇస్తామన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక ప్రకటనకు ప్రాధ్యత తీసుకొంటామన్నారు.

షాద్‌నగర్ బ్లాక్ ప్రాంతంలో సహకార కార్యకలాపాలు

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, మే 8

షాద్‌నగర్ బ్లాక్ ప్రాంతంలో సహకార రంగంలో వివిధ సంఘాలు స్థాపించబడి రైతులకు సహాయకారిగా వున్నాయి.

ఈ బ్లాక్‌లో 80 యిండ సొసైటీలు కల్పించే సంఘాలు. 16 పాల సహకార సంఘాలు, 15 గీత పారిశ్రామిక, మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలు వున్నాయి. వీటితోబాటు కొందు గ్రామీణ బ్యాంకులు కూడా పనిచేస్తున్నాయి. ఈ బ్యాంకులు సహకార సబ్ రిజిస్ట్రార్ శ్రీ యస్. అస్మతుల్లా అహ్మద్ పర్యవేక్షణ క్రింద బాగా కృషిని సాగిస్తున్నాయి. రైతులకు ఎరువుల సరఫరా తదితర విషయాలలో తోడ్పడుతున్నాయి.

సహకార సబ్ రిజిస్ట్రార్ ప్రోత్సాహంవల్ల వివిధ రంగాలలో ప్రజలు సహకార సంఘాలు స్థాపించుకోడానికి ముందంజవేస్తున్నారు.

భారత్ సహాయంపట్ల భూటాన్ సంతృప్తి

ప్రభుత్వంతో చర్చలు ఫలప్రదమైనట్లు భూటాన్ రాజు ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

భూటాన్‌కు భారత దేశం సాంకేతిక, ఆర్థికసహాయాన్ని అందిస్తూ ఉండగలదని తనకు హామీ ఇచ్చినట్లు గతరాత్రి భూటాన్ రాజు జిగ్మే దోర్జీ వాంగ్‌చుక్ ఇక్కడ వెల్లడించారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తదితరమంత్రులతో తన చర్చలు అత్యంత సంతృప్తికరంగా ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయన అన్నారు.

భూటాన్ భారత సహాయముతో ఆర్థిక, సాంఘిక రంగాలలో చేస్తున్న అభివృద్ధిని భారత ప్రధానితో వివరించానని. తన దేశ ప్రజలు భారతఆర్థిక సహాయంవల్ల కృతజ్ఞత తెలియజేస్తున్నారని రాజు వాంగ్‌చుక్ ప్రకటించారు.

భూటాన్ భారత్‌తో తన చిరకాల స్నేహ బాంధవ్యాలను కొనసాగిస్తూ ఉండగలదని రాజు వాంగ్‌చుక్ ప్రకటించారు.

భూటాన్ రాజు చర్చలు

భూటాన్ రాజు భారత ప్రభుత్వముతో తన చర్చలను గత సాయంత్రం ముగించారు. ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణ సింగుతో ఆయన చర్చలు జరిపారు.

భూటాన్ రాజు ఢిల్లీ రాజధానిలోనే తన 38వ జన్మదినాన్ని జరుపుకున్నారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని తదితరులు ఆయనను ఈ సందర్భంలో అభినందించారు. వారికి పుష్పగుచ్ఛాలు కూడా సమర్పించారు. రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ రాజు గౌరవార్థం విందు చేశారు.

భూటాన్ రాజు భారత దేశములో 6 రోజుల పర్యటనను ముగించుకొని నేటి ఉదయం స్వదేశానికి తిరిగి వెడుతున్నారు.

పౌర సమితులు అప్రమత్తతతో వ్యవహరించాలి

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 8

పాకిస్తాన్ నిజ్జతను ప్రదర్శించి, చిత్తశుద్ధితో శాంతికొరకు ఒప్పందాన్ని అమలు పరచుటకుదన్న ఆశాభావాన్ని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తపరిచారు.

వివిధ రాష్ట్రశాఖల పౌరసమితి కార్యదర్శుల సమావేశాన్ని ప్రారంభిస్తూ భారత ప్రధాని ఈవిషయము చెప్పారు.

ప్రస్తుతము దేశము క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నదని, అందుచేత పౌరసమితులు అప్రమత్తతతో మెలగాలని ప్రధాని హెచ్చరించారు.

అప్రమత్తత అన్నది అన్ని రంగాలలో పనిచేసే ప్రజలూ అనుసరించవలసి ఉందన్నారు. పరిహద్దులలో ఉద్రిక్త అన్నంతశాలం అప్రమత్తతతో మెలగాలని హెచ్చరించారు.

వరి పరిశోధన కార్యకర్తల సమావేశం పరిశీలన

హైదరాబాద్, మే 8

వరినేద్యం ముఖ్యంగా ఎక్కువ పండే వరికి సంబంధించిన సమస్యల గూర్చి దేశపు అన్ని ప్రాంతాల నుండి వచ్చిన వరి పరిశోధనా కార్యకర్తలు ఇక్కడ చర్చిస్తున్నారు. నాల్గు రోజుల పాటు జరిగే ఈ సభలను వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు శ్రీ ఒ. పుల్లారెడ్డి ప్రారంభించారు.

పంట దిగుబడి పెంచడానికి గత సంవత్సరం ప్రారంభించిన కేంద్ర పథకపు కార్యక్రమం గూడా ఈ సభల చర్చనీయాంశాలలో ఒకటి. దేశపు అన్ని ప్రాంతాలనుండి వరి పరిశోధనా సైంటిస్టులుమార్తమేకాక ఫిలిప్పైన్స్‌లోని అంతర్జాతీయ బియ్యం వరిశోధనా సంస్థ సైంటిస్టులు గూడా ఈ సభలలో పాల్గొంటున్నారు

ఎక్కువ పంటనిచ్చే వివిధ తెగుళ్ళు క్రిమి కీటకాలను ఢీ కట్టుకొనే శక్తిగల సంకరజాతి వరి విత్తనాలను తైచుంగ్ వరి రకాలనుండి కనిపెట్టాలని శ్రీపుల్లారెడ్డి ఈసమావేశంలో సలహా ఇచ్చారు. కొత్త వరిరకాల కనిపెట్టడానికి వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న కృషిని ప్రశంసిస్తూ బాబాపు 800 మేలిరకం వరి విత్తనాల రూపొందించడం వరి నేద్యంచేసే వారికి సరఫరా చేయడంలో క్లిష్టతలు చాలా ఉన్నాయని స్వచ్ఛమైన వరి విత్తనాలే రైతులకు అందచేయడం బాగుంటుందని అన్నారు వీరు. మేలిరకం విత్తనాలను కొన్నే రూపొందించి వానిని పెద్ద మొత్తంలో రైతులకు అందించడం తగునని సలహా ఇచ్చారు.

ఈ సభలకు అధ్యక్షత వహిస్తున్న భువనేశ్వర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. రామయ్య దేశం ఎదుర్కొంటున్న క్లిష్టమైన ఆహార సమస్యను ప్రస్తావించారు. సైంటిస్టులు ఆహార ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడాలని కోరారు.

వర్షాభావంవల్ల రైతుల ఆర్థిక స్థితి క్షీణత

ప్రణాళికా సంఘ పరిశీలనా ప్రతినిధివర్గాల రిపోర్టులో తేలినట్లు వ్యవసాయశాఖ ఉప మంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, మే 8

వర్షాభావంవల్ల యేర్పడిన వరిస్థితుల మూలముగా, ఏడు రాష్ట్రాలకు చెందిన 127 జిల్లాలలోని రైతులకు పొమ్ము నిలవలేక కడుపే పోవటం మాత్రమేగాక, అప్పు తీసుకునే అర్హతలు కూడా లేవని వెల్లడయింది.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలలో ప్రణాళికా సంఘ ప్రతినిధివర్గాలు పర్యటించివచ్చి, ఈ విషయాన్ని వెల్లడించాయి.

కేరళ, మద్రాసు, పంజాబు రాష్ట్రాలలో కూడా కరువు జరిగిందనీ, మద్రాసులో ఆరు జిల్లాలు, కేరళ, పంజాబు రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలు కరువుకు లోనయినట్లు తేలిందని లోకసభలో వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ మిశ్రా చెప్పారు.

ఇందువల్ల స్వల్పకాలిక వ్యవధి అప్పులుగా రైతులు తీసుకొన్న అప్పులను దీర్ఘకాలిక అప్పులుగా మార్చవలసి వస్తుందని మంత్రి చెప్పారు.

వ్యవసాయ సరుకుల ధరల నిర్ణయ సంఘ నివేదిక

వచ్చే సంవత్సరం తయారవుతుందని వ్యవసాయ మంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, మే 8

పైలట్ పద్ధతిలో పూర్తయిన తర్వాత రాష్ట్రాలు పద్ధతిలో వ్యవసాయ సరకుల ధరలు నిర్ణయించే అవసరము వుంటుందని లోకసభలో వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వచ్చే సంవత్సరం ఖరీఫ్, రాబీ పంటలు వచ్చే నాటికి పరిపూర్తి కావచ్చని మంత్రి చెప్పారు.

వ్యవసాయ సరుకుల ధరల నిర్ణయ సంఘాధ్యక్షులు ప్రొఫెసర్ దంత్వాలా ప్రభుత్వంతో వచ్చిన విభేదాలవల్ల రాజీనామా చేసినమాట వాస్తవం కాదని మంత్రి చెప్పారు.

అమరజీవి మహిళా మండలి ప్రారంభోత్సవం

హైదరాబాదు, మే 8

నగరంలో ఇటీవల స్థాపించబడిన అమరజీవిమహిళామండలికి నిన్న ఇక్కడ శ్రీమతి ఎ. తులసమ్మ అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది.

శ్రీమతి వి కమలమ్మ ప్రార్థనతో ఉత్సవం ప్రారంభమైనది.

అమరజీవి మహిళామండలి ప్రధాన కార్యదర్శి డా॥ మోటూరు కమలాదేవి స్వాగతం చెబుతూ ఈ మండలిని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకనిధికి అనుబంధంగా నెలకొల్పుతున్నామని చెప్పారు.

శ్రీ ప్రభాకర్ ఈ మండలికి ప్రారంభోత్సవంచేస్తూ మహిళలు కూడా ఉద్యోగాలు చేసినపుడే కుటుంబాల ఆర్థిక స్థితి బాగుపడగలదని సలహా ఇచ్చారు.

సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి ప్రసంగిస్తూ మండలి మహిళా సంక్షేమానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.

సికింద్రాబాదు చర్మకారుల సంఘం

హైదరాబాదు, మే 8

సికింద్రాబాదు చర్మకారులు కలసి ఒక సంఘాన్ని స్థాపించుకొని ఎన్నికలు జరుపుకొన్నారు.

అధ్యక్షులు-శ్రీ మంచాలధానయ్య, ఉపాధ్యక్షులు శ్రీ నీరుడు బాలయ్య, శ్రీ చాటల నర్సమ్మ ప్రధాన కార్యదర్శి- శ్రీ ఎటూరు వెంటయ్య, జాయింట్ కార్యదర్శి-శ్రీ టి. యస్. స్వామి, కోశాధికారి-శ్రీ సేగు రాజయ్య.

సభ్యులు: శ్రీ యుతులు యస్. పీతాంబం, టి గండయ్య బి. ఎల్లయ్య. డి నర్సింహ్మ, బి. నర్సింహ్మ, ఓ. బిక్కయ్య, యస్. మల్లేశ, జి. బాగయ్య, యస్. గండయ్య, ఓ. యాదగిరి, యస్. ఆశయ్య, యస్. నర్సింహ్మ, యస్. బాబురావు, ఓ. పోచయ్య, బి పి. నర్సింహ్మం.

పోలీసు రివాణా అధికారిపై హత్యా ప్రయత్నం

హైదరాబాదు, మే 8

పేట్లబుర్జులోని పోలీసు రవాణా విభాగంలో రవాణా అధికారిగా ఉన్న శ్రీ విద్యాసాగర్‌పయి నేడు హత్యా ప్రయత్నం జరిగింది. శ్రీవిద్యాసాగర్ తన కార్యాలయములో కూర్చొని ఉండగా ఆయన ఆఫీసు గదిలోకి ప్రవేశించిన రవాణా విభాగపు నాయక్ ఒకరు కత్తితూపి శ్రీ విద్యాసాగర్ తలమీద, గుండెపైన, కాలిపైన తీవ్రంగా గాయాలు చేశాడు.

అనేక కత్తిపోట్లకు గురైన శ్రీ విద్యాసాగర్‌ను వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి చేర్చారు. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీ విద్యాసాగర్ పరిస్థితి ప్రమాదం తప్పినట్లు డాక్టర్లు చెబుతున్నారు.

శ్రీ విద్యాసాగర్ కొత్తాళ్ళ జిల్లా సీనియర్ట్రిబ్యూనిట్ ఒక వ్యక్తిని హత్యచేశారు. పొమోటు చేశారు. ప్రమోషను తనకు ఇవ్వాలని నరేళ్ళుగా అదే పోలీసు రవాణా సంస్థలో పనిచేస్తున్న శ్రీ కె-కె-నాయర్ అను నాతకు కోరారు- నేడు శ్రీ నాయర్ (నాయక్‌గా పనిచేస్తున్నాడు) శ్రీ విద్యాసాగర్‌పై హత్యా ప్రయత్నం చేశాడు-

గత మూడు దినాలుగా శ్రీ నాయరు అనారోగ్యంతో సెలవు తీసుకున్నాడట- నేటి ఉదయము 10-30కు శ్రీ నాయరు ప్రధాన మైకు వున్నస్థితిలో శ్రీ విద్యాసాగర్ కార్యాలయానికి వచ్చాడు- ఆ సమయంలో అతనివద్ద గుళ్ళాలువాడే చూరకత్తి ఉంది- శ్రీ విద్యాసాగర్ పనిలో నిమగ్నుడయి ఉండగా ఎవరూలేకపోవడంచూసి శ్రీ నాయర్ అతని మీదపడి మొదట తల మీద పొడిచాడట. వెంటనే విద్యాసాగర్ తేది నాయర్‌ను నిరోధించాడట అయినా నాయర్ శ్రీ విద్యాసాగర్ రొమ్ముతో ఎడమ వైపు పొడిచాడు. తల మీద కూడా అరడజనుపోట్లుపొడిచి చివరకు ఎడమ తొడమీద పొడిచాడట. తలోగా నలుగురూచేరి శ్రీ నాయర్‌ను పట్టుకున్నారు.

శ్రీ నాయర్ కేరళ నుండి వచ్చిన వ్యక్తి. అతనిపట్ల ప్రత్యేకంగా శ్రీ విద్యాసాగర్ రవాణా విభాగంలో పని ఇప్పించారట.

కొన్ని పరిశ్రమలలో మేనేజింగ్ ఏజన్సీ విధానపు రద్దు

దర్యాప్తు సంఘం సూచనలు

కొత్తఢిల్లీ, మే 8

మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని చక్కెర, నూలువస్త్రాల సిమెంటు పరిశ్రమలలో రద్దుచేయటం మంచిదని మేనేజింగ్ ఏజన్సీ సిస్టంమీద దర్యాప్తు జరిపిన సంఘం సూచించింది.

ఈ పరివర్తన సత్వర మే కాక నెమ్మదిగా వరిశ్రమలలోకల్లా లంకలుగకుండా రావాలని కూడ సూచించింది.

రిపోర్టు నేడులోకసభకు సమర్పించబడింది.

గజువాకలో జింక్ స్మెల్టింగ్ కర్మాగారం

పోలిష్ సహాయంతో ఏర్పాటుకు ప్రయత్నాలు: ప్రాజెక్టు రిపోర్టు తయారీకి నిపుణులరాక

విశాఖపట్టణం, మే 8

పోలెండు సహకారంతో విశాఖపట్టణం సమీపంలోని గాజువాక వద్ద నిర్మించదలచిన జింక్ స్మెల్టింగ్ కర్మాగారం 1968సంవత్సరం మే మాసములో ఉత్పత్తి ప్రారంభించవచ్చు భావించబడుతున్నది. దాని నిర్మాణానికి 80కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

ప్రాజెక్టురిపోర్టు తయారు చేయుటకు ఇచ్చటికి అరుదుగు పోలిష్ నిపుణులు వచ్చారు. తొమ్మిది మాసాలలో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయుమని భారత ప్రభుత్వం సూచించింది.

ప్రాథమిక పరిశీలనా రిపోర్టును వీరు లోగడ భారత ప్రభుత్వానికి అందచేశారు. దానిని ప్రభుత్వం ఆమోదించింది,

గాజువాకలోని రెండువందల యాభయి ఎకరాల స్థలంలో కర్మాగారం ఏర్పరచబడుతుంది.

విదేశాలకు లక్క ఉత్పత్తుల ఎగుమతులు

న్యూఢిల్లీ, మే 8

భారతదేశము నుంచి విదేశాలకు అరుగుతున్న లక్క ఉత్పత్తుల ఎగుమతులు 1964 సంవత్సరములో పోలిస్తే 1965 సంవత్సరములో తగ్గుముఖము చూపుతున్నట్లు సమాచారం.

1964లో 3 2ర కోట్ల రూపాయల విలువగల లక్క ఉత్పత్తులు ఎగుమతి కాగా 1965 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకూ 2.07 కోట్ల రూపాయల విలువకు ఎగుమతి అవటము జరిగింది. ఇందులో 50శాతం రూపాయల విలువకు సోవియట్ రష్యా ఒక్కటే దిగుమతి చేసుకొంది. భారతదేశమునుంచి లక్క ఉత్పత్తులను, వార్నిష్ పరిశ్రమలో ఉపయోగించే షెల్లాక్ (లక్కనుండి తయారు చేయబడేది)ను దిగుమతి చేసుకొనే దేశాలలో సోవియట్ రష్యా, అమెరికా, ఇంగ్లండ్‌లు ప్రధానమైనవి. (యు. పి. యస్)

శ్రీ అమ్మనబోలు రాజయ్య శ్రేష్ఠికి నేదునూరులో సన్మానం

నేదునూరు, మే 8

హైదరాబాద్ జిల్లా ఇబ్రాహింపట్టణం తాలూకాలోని నేదునూరు గ్రామములో సికింద్రాబాద్ నర్తకి ప్రముఖులగు శ్రీ అమ్మనబోలు రాజయ్య శ్రేష్ఠికి దేవస్థానకమిటీవారి ఆధ్వర్యమున నేదునూరు గ్రామప్రజలే పిష్టిపూర్తి సన్మానసభ జరుపబడినది. శ్రీ రాజయ్య శ్రేష్ఠి నేదునూరులోనే జన్మించారు. తరువాత శ్రీ రాజయ్యచే పునరుద్ధరించబడిన శ్రీ చెన్న కేశస్వామి ఆలయములో పూజలు చేయబడినవి. ఆలయ ప్రాంగణంలో శ్రీ రాజయ్యచే కట్టించబడిన సత్రములో పిష్టిపూర్తి సన్మానసభ ఏర్పాటు చేయబడింది.

ఈసభకు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వెంకటాచారి అధ్యక్షత వహించారు శ్రీ కె. లింగోజి స్వాగతం పలికారు. శ్రీ కాసుల మల్లారెడ్డి దేవస్థానకమిటీ తరపున శ్రీ రాజయ్యను సన్మానించారు. శ్రీ బాదాల రామిరెడ్డి శ్రీ రాజయ్య ధర్మకార్యాలను, ఉదారత్వాన్ని, విశాలాలను, విరాళాలను సహాయాన్ని ఉగ్గడిస్తూ సన్మానపత్రం సమర్పించారు.

తరువాత గ్రామంలోని వివిధప్రదేశాల తరపున శ్రీ రాజయ్యసుమారి పదిమందిని పూలమాలలతో సత్కరించడం జరిగింది.

భూసావల్ గుడ్స్ యార్డులో ప్రేలుడు

ప్రేలుడు పదార్థాల వ్యాగన్‌లు నిప్పంటుకొని 5 గురి మృతి, 100 మందికిపైగా గాయాలు

నాగపూర్, మే 8

గత రాత్రి భూసావల్ రైల్వే గుడ్సు యార్డులో జరిగిన పేలుడు ప్రమాదమందు 5 గురు చనిపోయారు, మరో నందమంది పైగా గాయపడ్డారు.

భూసావల్ గుడ్సుయార్డులో నిలిచి ఉన్నకొన్ని వ్యాగన్‌లు గత రాత్రి అకస్మాత్తుగా పేలిపోయాయి అవ్యాగన్లలో పేలుడు పదార్థాలు రవాణా అవుతున్నాయి. ఈ ప్రమాదములో 5 గురు చనిపోయారు 35 మంది తీవ్రగాయాలతో ఆసుపత్రిలో పడి ఉన్నారు. మరో 61 మందికి చికిత్సచేసి పంపి వేశారు.

పేలుడు శబ్దములో భూసావల్ మార్షలింగ్ యార్డు అంతా దద్దరిల్లిపోయింది.

పేలుడు వెంటనే మంటలు వ్యాపించి చుట్టుపట్ల వ్యాగన్‌లను సమీప ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. పేలుడు ప్రమాదము ఫలితముగా గుడ్సుయార్డు ప్రాంతములో రెండు పెద్ద గుంటలు ఏర్పడ్డాయికూడా.

రిజర్వు పోలీసు దళం పోలీసులు, భూసావల్ మునిసిపాల్టీ ఫయిరింజనులు వచ్చి రెండు గంటల పేపు శ్రమించగా మంటలు ఆరాయి.

భూసావల్ స్టేషన్ వ్యాగన్ల నిర్వహణ చేయవలసి ఉన్న రైల్వేలను వస్తు శాఖ అప్రాంతము ప్రమాద ప్రాంతకుగా ఉన్నందున నిలిపివేశారు,

కారు ప్రమాదంలో 6 గురికి గాయాలు

హైదరాబాద్, మే 8

వరంగల్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒక మోటారుకారు ప్రమాదానికి గురియై ఇద్దరికి తీవ్రమైన గాయాలు, నిల్గురికి సాధారణమైన గాయాలు తగిలినవి. కారు మలుపు తిరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

శ్రీమతి ఇందిరా గాంధికి కాశ్మీర్ ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 8

కాశ్మీర్ సందర్శించవలసిందిగా భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ ఆహ్వానించింది.

భారత మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిజీ తమదేవిశాలంలో ఎన్నడూ కాశ్మీర్ సందర్శించకపోవడం చెప్పుకోతగ్గవిశేషమే. అయినా కాశ్మీర్ లో జరుగుచుట్టుకుండానే. మహమ్మదు ప్రవక్త కవిత్రశేషము దొంగలించబడటంవలన ఏర్పడినఅపాంధనీయ పరిస్థితులను అదుపులోకి తీసుకురావటం తత్సంబంధ సమస్యలన్నిటిని పరిష్కరించి శ్రీ శాస్త్రిజీ ఘనతను పొందగల్గారు.

కాశ్మీర్ రాష్ట్రప్రభుత్వం, కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్‌లు, కాశ్మీరులో పర్యటించవలసిందనికోరుతూ శ్రీమతి ఇందిరా గాంధీకి ఆహ్వానమైతే పంపారుగాని, ప్రధాని ఇంతవరకూ పర్యటనను గూర్చి ప్రత్యేకంగా ఆలోచించటముగాని, కార్యక్రమాన్ని రూపొందించటంగాని జరగలేదని. అయితే ప్రతి సంవత్సరంవలె ఈ సంవత్సరము గూడా జూన్ నెలలో కాశ్మీరులోయలో విడిది చేయవచ్చని ప్రధాని కార్యాలయాధికారులు తెలియపరుస్తున్నారు. (యు.పి.యస్)

టిటో-నాసర్ సమాలోచనలు

అంతర్జాతీయ రాజకీయ సమస్యల చర్చిస్తున్నట్లు భావన

బెల్గ్రేడ్, మే 8

అలెగ్జాండ్రియా, మే 8

అలెగ్జాండ్రియా సమీపంలోని తమ నివాస భవనంలో యుగోస్లావియా అధ్యక్షులు టిటో నాసరు సంప్రదింపులు ప్రారంభించారు. ఇరువురూ ప్రపంచ రాజకీయ సమస్యలను చర్చించుకున్నారు.

ఈచర్చలు ముగిసిన పిదప, ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పరచి, అత్యవసర సమస్యలను చర్చించుటకు వీరు ప్రయత్నించవచ్చని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

అరబ్బుదేశాలు ఇజ్రాయిల్ సమస్యలో పాల్గొనగలిగి వుంటే ఉభయదేశాల వాయుకులూ పంతో పంచి ఉండేవారే. భారత ప్రధానికి తిరిగి ఉన్న సమయంచూచి, ఉభయులూ వారితో చర్చలు జరుపాలని భావిస్తున్నట్లు కూడా తెలియవచ్చింది.

సమావేశ స్థలానికి పత్రికల వారిని కూడా రాకుండా బందోబస్తుచేశారు.

అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

హైదరాబాదు మే 8

నిజామాబాదు జిల్లా నర్సంపూర్‌లో గత ఆదివారం అగ్ని ప్రమాదంజరిగి అరుగురుపిల్లలు ఒక పోటులు కాలిపోయాయి. మూడు సంవత్సరాల బాలిక ఈ మంటలలో అహుతి అయింది. ఈ బాలిక తండ్రి జనూల్ అహ్మద్. అతని ఇంటికి నిప్పంటి పొరుగు ఇండ్లకు వ్యాపించింది.

వియత్నాం పోరాటం విరమణకు కెనడా కృషి

ప్రధాని పియర్సన్ వివరణ

టొరంటో, మే 8

వియత్నాం పోరాటాన్ని విరమింపచేయడానికి సంప్రదింపులు ఏర్పాటు చేయాలని కెనడా పునః ప్రయత్నం చేస్తున్నదని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ గత రాత్రి వెల్లడించారు.

49 దేశాల ప్రముఖుల ఫెడరేషన్ కౌన్సిల్‌లో కెనడా ప్రధాని ప్రసంగము అయిన హోటరు జానందున చదవబడింది. ఈ సంప్రదింపుల ఏర్పాటుకు కెనడా దౌత్య స్థానాలలో ప్రయత్నాలు సాగిస్తున్నదని ఆయన వెల్లడించారు.

సంప్రదింపులు జరిగినంతమాత్రాన వీట్నాంయుద్ధం ఆగిపోతుందనే ప్రగాఢ విశ్వాసంలేకున్నా ప్రస్తుతము ఈ పోరాటంలో ఏదేశం తప్పు చేసిందని కాదని. అసలు పోరాటం ఆగిపోవడం ప్రధానమని పియర్సన్ నొక్కి చెప్పారు.

వీట్నాంలో కాల్పుల సంధిని అంగీకరించి ఉత్తర వీట్నాం, అమెరికాలు క్రమంగా సేనలను ఉప సంహరించుకోవాలని, అప్పుడు సంప్రదింపుల వల్ల ఫలితం వుండగలదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు,

సేనల ఉపసంహరణను అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ పర్యవేక్షించాలని. వీట్నాంలో ప్రజల అభిప్రాయ సేకరణముగా ప్రభుత్వం ఏర్పడాలని కెనడా ప్రధాని సూచించారు.

అంతర్జాతీయ కంట్రోలు కమిషనులో కెనడా, ఇండియా, పోలెండ్ సభ్యులుగా వున్నాయి.

పాల్ మార్టిన్ ప్రకటన

వియత్నాం పోరాటానికి శాశ్వత పరిష్కారానికి సమకూర్చ వలసిన ఆవశ్యకత యెంతయినా వుందని, వేటికాలల్లో ఈసమస్యఉత్పన్నం ప్రధాన మయినదని కెనడా విదేశవ్యవహారాల కార్యదర్శి పాల్ మార్టిన్ ప్రకటించారు.

కెనడా యీ విషయములో కృషి చేస్తున్న దేశమని ఆయన పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

కెనడా కృషికి పోలెండ్, భారతదేశ సహకారం వుందని, వీట్నాం సమస్యా పరిష్కారానికి జెనీవా మహాసభ జరగాలని ఆయనకోరారు.

కిరాయికు

మూల్ చంద్ అండ్ కంపెనీ మొదటి అంతస్తు కిరాయికు లభించును. దుకాణములుగల కేంద్రంలో కీలక స్థానంలో ఆబిడ్ రోడ్ పైన సెంటర్‌లో వున్నది. రోడ్ పైన రెండు పెద్ద హాల్స్, ఒకగది, బాత్‌రూమ్‌తో వ్యాపార సంస్థలకు అనుకూలమైయున్నది. మొత్తం పై భాగం 1865 చ. అడుగులు వర్గీకరణంగా సంప్రదించండి. సిరాజుద్దీన్ బాబు ఖాన్ "అన్న పూర్ణ విల్లా" 5-10-197, హిల్ పోర్టు, హైదరాబాద్-ఫోన్ నెం. 86854.

సెంట్రల్ రైల్వే

టైమ్ టేబిల్స్ మార్పు

సెంట్రల్ రైల్వే టైమ్‌టేబిల్స్ 1-10-86 నుండి మళ్ళీ మార్చవలసి యున్నది. ఇంక్షన్ స్టేషన్లలో రైళ్ల వేళలు, కనెక్షన్లలో మార్పులతో ప్రజలనుండి సలహాలుకోరబడుచున్నవి. సలహాలెంత తగినన్ని కారణములు యిచ్చే యెడల వరిశీలనకు వీలుకలుగు వని తెల్పనైనది. సలహాలు చీఫ్ అవ రేటింగ్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. మరియు డివిజనులకు సంబంధించిన డివిజనల్ సూపరింటెండెంట్లకు 30-5-86 వరకు అందునట్లు పంపవలెను. ఉత్తరములు/కవర్లపైన "టైమ్ టేబుల్ సలహాలు" అని పేర్కొనాలి. బొంబాయి, సికింద్రాబాద్ ప్రాంతములలోని సబర్బన్ రైళ్లకు సంబంధించిన సలహాలు ఆయాడివిజనల్ సూపరింటెండెంట్లకు పంపవలెను.

9వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య సంగీతం: ఘంటసాల

తా: యన్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్‌బాబు.

సాగర్ అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-80

4వ వారం

లక్ష్మీటాకీస్-(వరంగల్)

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

18 వ సంయుక్త వారం

ఉత్తమ కుటుంబగాథా చిత్రం.

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్టుమన్‌కలర్)

THE FIRST CHOICE OF EVERY FAMILY

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని, హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్‌మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ-హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు రీగల్ లక్ష్మి

బారంగాబాద్ గుల్బర్గా

శారదా-నాందేడ్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

జాతీయ మహాశక్తి పంచాంగం

వైశాఖ శుద్ధ పూర్ణిమ రాత్రి 2-21 స్వాతిరాత్రి 1 34 ఉదయం 8-14 మొ: 9-41 వరకు బుద్ధజయంతి వ్యాసపూర్ణిమ వాస్తుక ర్తరి ప్రవేశం: ప 12-56 (శాలివాహనశకము : 14-2-1888) 4-5-1986 బుధవారము

గోలకొండ పత్రిక

రిజి నెం. 35280

4 మే 1986 బుధవారం

నాగాల వ్యవహారం

—(౨)—

సరిహద్దులను భారతదేశం అతి క్లిష్టపరిస్థితుల మధ్యశాపాడు కొనవలసివస్తున్న వాతావరణంలోనే నాగాల సమస్య, మిజోల సమస్య తీవ్రరూపం ధరించడం విచారకరం. ప్రభుత్వ అప్రమత్తతతోపాటు రక్షణ బాధ్యతలు కూడా ఇందువల్ల హెచ్చుచున్నవి. ఐదారు సంవత్సరాలుగా నాగాల సమస్య నానుడుబేరమైపోయినది. నాగాలకు-ప్రభుత్వాధికారులకు మధ్య ముమ్మటి సంఘర్షణలు ఆపివేయబడి ఆయుద్ధ విరమణను పొడిగించుకొనుచూ పోవుటతప్ప ప్రభుత్వ విధానమునకు తగిన సత్ఫలము కనిపించుటలేదు. పైపెచ్చు ఒక తకముగా విదేశీ ప్రోత్సాహముతో 1984 లో ఏర్పాటైన నాగా శాంతిసంఘము కూడా అధికముగా పరాయి దృక్పథముతో సమస్యను ఆలోచించుచున్నట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణవంటి సర్వోదయ నాయకుల ప్రకటనలవల్ల తేలుచున్నది. ఈ శాంతిసంఘమున విదేశీయుల ప్రమేయమునకు ఔచార్యముతో భారత ప్రభుత్వము సమ్మతించినప్పటికీ ఆ విదేశీయులు భారత సర్వసమగ్రతకు విరుద్ధముగా విదేశీ ప్రయోజనాలను పోషించుకొనుటకు నాగా సమస్యను ముడివిప్పుటకన్న సరిగత గ్రంథిలము కావించుటకే పనికి వచ్చుచున్నారనుటకు మైకేల్ స్కాట్ ప్రవర్తన తార్కాణము కాగలదు. అమాయిక నాగాలను కొందరు స్వప్రయోజనపరులు అంతర్జాతీయ దృష్టితో రెచ్చగొడుతూ వారి బాగోగులకు వికృతస్వరూపం సృష్టిస్తున్నారు. పైగా ఈ నాగా సమస్యను అంతర్జాతీయ సమస్యగా మార్చుటకు జంగిన రహస్య కృషి అందుకు మూలమైన వారికి సిగ్గుచేటైన వ్యవహారము.

నాగా సమస్యను కేవలము భారతీయ వాతావరణం ప్రకారమే పరిష్కరించుటకు పూనుకోవలెను. ఇందుకు భారత ప్రభుత్వము కృత నిశ్చయమైనది కూడా. భారత ప్రయోజనాలకు విరుద్ధముగా వ్యవహరిస్తున్న స్కాట్‌ను దేశంవిడిచి పొమ్మని ఆదేశించుట సముచితమైన చర్య. కొన్నాళ్ళుగా నాగా సమస్య పరిష్కార కృషితోపాటు నాగాల విధ్వంస చర్యలు కూడా మితిమీరుతున్నవి. ఒకవేళ వాగా ప్రతి విధులుగా చర్చలకు హాజరవుతున్న నాయకులకు ఈ విధ్వంసక చర్యలకు సంబంధము లేనిచో నాగ రహస్య నాయకులు విధ్వంస చర్యలకు కారకులైన తమలోని తిరుగుబాటు నాగాలను ఎందుకు అదుపులోనికి తేజాలకున్నారు? నాగా ప్రజలు భారత యూనియన్‌లోని భాగముగా మన వలయు నన్నదే నాగా సమస్యకు రాజకీయమైన ఏకైక పరిష్కారము. నాగాల సంస్కృతి, సంప్రదాయము, చరిత్ర భారతదేశముతో ముడివడి ఉన్న విషయము నాగాలకు నచ్చజెప్పుటకు ముందు వారిపైగల విదేశీ మతప్రభావము, విదేశీ నాయకత్వప్రభావమూ తొలగవలెను. నాగాసమస్య భారతదేశ ఆంతరంగిక సమస్య. ఇందులో విదేశీయులు తలదూర్చవలసిన అవసరంగాని సుహృద్భావ కృషికి మారుగా విద్వేష కృషిని సాగించవలసిన అవసరంగాని లేదు. విదేశీయుల పేరుతో జరిగే ప్రయత్నాలు కేవలం నాగా విప్లవానికి తోడ్పడుచున్నవే గాని సమస్యా పరిష్కారానికి అందిరావడంలేదు. లోకసభలోను, పార్టీ సమావేశాలలోను నాగాలపట్ల భారత ప్రభుత్వ వైఖరిని విమర్శించుటలోని అంతరార్థము నాగాలపై కోపముకాదు. నాగాలమ తప్పు చారులు పట్టిస్తున్న విదేశీ నాయకత్వంపైని నిరాకరణ తత్వమేనని ఈపాటికి ప్రభుత్వము గుర్తించి ఉంటుంది.

ప్రభుత్వము నాగాలపట్ల మెత్తదనం చూపుతున్నట్లు ఆరోపణలు జరుగుతున్నవి. నాగాల సమస్య పరిష్కారం ఆలస్యమగుచున్నదేగాని మెత్తదనానికి అవకాశమే లేదు. మిజోలు తిరుగుబాటు చేసినప్పుడు తీవ్రచర్యలే గైకొనబడినవి. నాగాలతో శాంతి ఒప్పందం ఉన్నందున ప్రభుత్వము ఆ ఒప్పందమునకు కట్టుబడి వ్యవహరించుట చాల అవసరము. లేకున్నచో భారతప్రభుత్వమును విమర్శింపవలెయు శక్తులు ఎల్లెడల పొంచుండి అన్ని విదేశములలో పనిచేయగలవు. మన దేశమునే ఈ విదేశశక్తుల అడుగుజాడలలో ఆలోచించేవారుఉంటున్నప్పుడు నిజముగా విద్వేషీయులు నాగా సమస్యను తమకై వినియోగించుకొనుట ఆశ్చర్యముకాదు. నాగా సమస్య నుంచి విద్వేషీ జోక్యము, విద్వేషీ మత ప్రభావము పూర్తిగా తొలగించుటయే ముఖ్యము. అప్పుడే భారతీయ వైఖరిలో పరిష్కార కృషికి అనువైన వాతావరణ మేర్పడును.

నాగా ప్రజలుధీరులు, సంఘర్షణకు వెరువనివారు, రహస్య జీవితానికి సమర్థులు. ఇటువంటి జాతి మన సరిహద్దులలో పెట్టని గోడవలె ఉండుటే మన దేశ భద్రతకు సరైన కట్టుదిట్టమైన రక్షణ చర్యకాని సరిహద్దులలోని విదేశ శక్తులు వారిని భారతదేశము నుండి విడివడుమని ప్రోత్సహించినప్పుడు వారుతొలగిపోవలసిన అవసరము ఉండదంతగా వారికి స్వేచ్ఛా ప్రాప్తి పదిక ఇవ్వవలసిఉండును కూడ. ఏమైనమా నాగజాతి భారత జాతిలోని భాగమేనని వారి సంప్రదాయ సాంస్కృతికాచారాల్ని భారతీయులు మన్నిస్తారన్న నమ్మకం వారికి కలిగించవలసి ఉంటుంది. నాగ భూమి శాంతిచర్చలు అమాయకనే సాగుతున్నవి. కాని విద్వేషీ ప్రభావము చర్చలసరళినిమార్చుచున్నది. విధ్వంస చర్యలు ఏ మాత్రము సాగకుండా చూచు బాధ్యత నాగ రహస్య నాయకులు స్వీకరించుట అవసరము. నాగభూమిలో శాంతిస్థాపన ముఖ్యముకాదనీ రాజకీయ పరిష్కారం ముఖ్యమనీ శాంతిసంఘ సభ్యులయిన శ్రీ జయప్రకాశ్ వాదించుటలోచనీయమే. శాంతియుత సంప్రదింపులకు కట్టుబడి ఉండే భారతద్వేషము విధ్వంస వాతావరణంలోనే సంప్రదింపులు సాగించవలసి రావడం ఆమోదయోగ్యం కాదు. అవసరమైనచో శాంతిసంఘం ప్రమేయము లేకుండానే ప్రభుత్వము నేరుగా నాగనాయకులతో వ్యవహరించు అవకాశములపై ఆలోచింపవచ్చును.

కెనడాచే ఇండియాకు ఇతోధిక సహాయం

అందించడానికి పాల్ మార్టిన్ హామీ: శ్రీ అశోక మెహతా చర్చలు ఫలప్రదం

ఆట్టావా, మే 8

కెనడా భారత దేశానికి నాల్గో ప్రణాళిక కాలంలో తగు మోతాదులో తన ఆర్థిక సహాయాన్ని వృద్ధి చేయగలదని గత సాయంత్రం ఇక్కడ కెనడా విదేశ వ్యవహారాల కార్యదర్శి పాల్ మార్టిన్ ప్రకటించారు.

ప్రస్తుతం చర్చల నిమిత్తం కెనడా రాజధాని ఆట్టావాకు వచ్చిన భారత ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ అశోక మెహతాతో మార్టిన్ 75 నిమిషాలకు పైగా సంభాషించినతర్వాత పైవిషయం వెల్లడించారు.

భారత దేశానికి మూడో ప్రణాళిక కాలములో కెనడా ఏటా 450 లక్షల డాలర్ల సహాయం చేసింది.

శ్రీ మెహతాతోపాటు కెనడాలోని భారత హైకమీషనర్ శ్రీ బి. కె. ఆచార్య, వాషింగ్‌టన్‌లోని భారత ఆర్థిక సలహాదారు శ్రీ కె. యన్. సుందరరాజన్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

1986 లో కెనడా భారత దేశానికి 10 లక్షల టన్నుల గోధుమను కానుకగా ఇచ్చింది. ఈ సంవత్సరం కెనడాకు ఇండియా చెల్లించవలసిన అప్పు బాకీకు ఒక కోటి డాలర్ల ధనాన్ని చెల్లించనవసరంలేదని కెనడా ప్రభుత్వం ఆ వాయిదాను రద్దు చేసింది

కెనడా ఆదర్శాన్ని భారతదేశానికి తోడ్పడుతున్న ఇతర దేశాలు కూడా పాటించాలని తమదేశంకోరుతున్నదని పాల్ మార్టిన్ అన్నారు. భారతదేశానికి సహాయపడే కన్సార్టియమ్‌దేశాల సమావేశం జూలైలో జరిగినపుడు భారత్ చెల్లించవలసిన అప్పు వాయిదాలను రద్దు చేసుకొనే అంశాలను కూడా చర్చించవచ్చునని మార్టిన్ సూచించారు.

ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్న భారతదేశానికి కెనడా సహాయ పడకతప్పదని, 1954 నుండి కెనడా భారత్‌కు 8500 లక్షల డాలర్ల సహాయం అందించిందని, తమలాగానే రష్యాకూడా అన్ని విధాల ఇండియా-తోడ్పడుతూ వుండడం ప్రశంసనీయమని పాల్ మార్టిన్ హర్షం తెలిపారు.

శ్రీ మెహతాతో చర్చల పట్ల సంతృప్తి

శ్రీ అశోక మెహతాతో జరిపిన చర్చలు తనకుసంతృప్తికరంగా వున్నాయని కూడా పాల్ మార్టిన్ ప్రకటించారు.

కెనడా ఇండియాకు చేస్తున్న ఆర్థిక సహాయం పట్ల శ్రీ మెహతా భారత ప్రభుత్వం తరపున కృతజ్ఞతలుతెలియజేశారని మార్టిన్ వెల్లడించారు. కామన్‌వెల్త్ దేశాలలో ఒకటిగావున్న ఇండియా స్వయపోషకాభివృద్ధికోసము ఇండియాకుసహాయంఅందజేయగలదని మార్టిన్ హామీ ఇచ్చారు.

శ్రీ మెహతా ప్రకటన

శ్రీ అశోక మెహతానిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశములో ప్రసంగిస్తూ ప్రస్తుతం భారతదేశం ఆర్థికాభివృద్ధి కృషిలో క్లిష్టపరిస్థితికి చేరుకొన్నదని చెప్పారు. భారతదేశం 1976 లోగా ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించవలసి వుంటుందని ఆయన అన్నారు.

పాల్ మార్టిన్‌తో తన చర్చలు సంతృప్తికరంగా వున్నాయని. తాను ఆయనతో వియత్నాం సమస్యను కూడా చర్చించానని శ్రీ మెహతా వెల్లడించారు.

ఇండియా పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రెండింతలు పెరగవలసి వుంటుందని. అమెరికా ఆవిష్కరించిన ఆర్థిక సహాయం కొనసాగాలని ఆయన చెప్పారు. ప్రస్తుతం కెనడా ఈసంవత్సరానికి ఇండియాకు 660 లక్షలడాలర్ల సహాయంతోసం జ్ఞానం చేసిందని శ్రీ మెహతా వెల్లడించారు.

నేటి ఉదయం శ్రీ మెహతామళ్ళీ కెనడా విదేశ వ్యవహారాలశాఖ్యదర్శి పాల్ మార్టిన్, ఆర్థిక మంత్రి మైకేల్ పార్స్‌తోకూడా చర్చలు జరిపారు

కెనడా తగినంతగా భారతీయ సహాయపడుతున్నదని, ఈ విషయంలో ఇండియాకు ఎలాంటి ఫిర్యాదులులేవని శ్రీ మెహతా తర్వాత ప్రకటించారు.

మోరేస్ ప్రకటన

కెనడా విదేశీ సహాయం శాఖ వ్యవహర్త మోరేస్ ఒక ప్రకటన చేస్తూ భారత దేశం తన ఆదాయా అభివృద్ధిని అరికట్టడంపై విదేశీ సహాయం చాలా వరకు ఆధారపడి వుండగలదని చెప్పారు.

ఇండియాకు ఏదేశముకూడా ఇంత సానుభూతితో అదించని సహాయము కెనడా చేస్తున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన కాంగ్రెస్ జిల్లాకమిటీలు

హైదరాబాదు, మే 8

ఆంధ్రప్రదేశ్ గిరిజన కాంగ్రెస్ పంచ జిల్లాల వారీగా గిరిజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పరిచినది.

తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు, విశాఖపట్నం, ఖమ్మం, వరంగల్, గుంటూరు, కృష్ణా, మహబూబ్‌నగర్, అదిలాబాద్, నల్లగొండ, నెల్లూరు, అనంతపూర్, కడప, కర్నూల్, హైదరాబాదుజిల్లాలలో ప్రముఖులతో మొత్తం 64మందిని కమిటీలుగానియమించింది.

అవసరమైనప్పుడు ఈ కమిటీలకు ఇతర సభ్యులను కో ఆప్టు చేసుకొనే అధికారం ఇచ్చారు.

మహబూబ్‌నగర్ కేంద్రసహకారబ్యాంకు అధ్యక్షుని కృషి

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, మే 8

మహబూబ్‌నగర్ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ సత్యారెడ్డి జిల్లాలో సహకార రంగంలో కొత్త మార్పులు ప్రవేశపెట్టి ఉద్యోగులకు, ప్రజలకు సేవ చేస్తున్నారు.

జిల్లాలోని సహకార అధికారులు, సహకార కార్యకర్తలు సహకార రంగములో జరుగుతున్న కృషిపై పర్యవేక్షణ సాగించాలని వారు ఇటీవల ఒక సర్క్యులర్‌ను పంపించారు.

కొత్త కార్యక్రమాన్ని అనుసరించి జిల్లాలోని 12తాలూకాల్లో తాలూకా అధికారి తాలూకా ఇన్‌స్పెక్టర్ సహకారబ్యాంకు ద్వారా ప్రజల అవసరాలను తీర్చగలరని తెలుపుతున్నది.

ఐర్మా - భారతీయులకు నష్టపరిహారం

సమాలోచనలు సాగుతున్నాయట

న్యూఢిల్లీ, మే 8

ఐర్మాలోనే తమ ఆస్తులను విడిచి వచ్చిన భారతీయులకు నష్ట పరిహారం చెల్లించవలసే విషయమై ఐర్మా ప్రభుత్వముతో సమాలోచనలు సాగుతున్నాయని నేడు రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ దినేశ్ సింగ్ చెప్పారు.

ఈ సమాలోచనలు మనరాయబారి ద్వారా సాగుతున్నాయనీ ఎప్పుడీ సమాలోచనలు ముగుస్తాయో చెప్పడము కష్టమనికూడా ఆయనచెప్పారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘము దేవరకొండ సమితిశాఖ ఎన్నికలు

దేవరకొండ, మే 8

దేవరకొండ కేంద్రప్రాథమిక పాఠశాల ఆవరణయందు రాష్ట్రోపాధ్యాయ సంఘ దేవరకొండ సమితిశాఖ సర్వసభ్య సమావేశం ఏర్పాటు గావింపబడెను. ఈ సమావేశమునకు శ్రీ యం యస్. అన్వారి (ఉపాధ్యక్షులు, రాష్ట్రోపాధ్యాయసంఘం, నల్లగొండ) హాజరైనారు. శ్రీ వై. అంజిరెడ్డి రిటర్నింగ్ ఆఫీసరుగానియమించబడ్డారు. ఈదిగువ అభ్యర్థులు ఏకగ్రీవంగా కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడిరి:

వి నారాయణరెడ్డి (అధ్యక్షులు), కె. సుబ్బారావు (ఉపాధ్యక్షులు), మహ్మద్ జహాంగీర్ ఖాన్ (కార్యదర్శి), డి. వి. నర్సింహారావు (సహాయ కార్యదర్శి), ఆర్. రాఘవులు (కోశాధికారి).

తేనురత్నము, ఎస్. కిష్టయ్యలు జాయింట్ సెక్రటరీలుగా ఎన్నుకోబడిరి.

మహారాష్ట్రలో కరువు ప్రాంతాలు

రెండు దినాలు ప్రధానిపర్యటన

బొంబాయి, మే 8

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శుక్రవారము మే 9వ తేదీ ఉదయము ఔరంగాబాద్ విచ్చేసి రెండు దినాలు మహారాష్ట్రలోని గ్రామ ప్రాంతాలలో పర్యటిస్తారు. ఆమె విమానములో ఔరంగాబాద్ చేరుకున్న వెంటనే సమీపములోని కరువు ప్రదేశాల్ని సందర్శిస్తారు. ఆమె జాంగెను కార్యకర్తల సభలోను, మహిళల సమ్మేళనములోను, బహిరంగ సభలోను పాల్గొంటారు. అక్కడ నుండి శ్రీమతి ఇందిరాగాంధి నాగపూర్ చేరుకొని విమానాశ్రయము నుండే కండారా జిల్లాలో గరువు ప్రాంతాల పర్యటనకు వెళ్తారు. నాగపూరులో ఆమె బహిరంగసభలోకూడా ప్రసంగిస్తారు.

నిరక్షరాస్యతా నిర్మూలనోద్యమం

యునెస్కోకు ఇరాన్ రాజు 7 లక్షల డాలర్ల విరాళం

పారిస్, మే 8

ప్రపంచంలో నిరక్షరాస్యతా నిర్మూలనోద్యమం సాగించే నిమిత్తం యునెస్కోకు ఇరాన్ రాజు షా 7 లక్షల డాలర్లు ఇచ్చినట్లు యునెస్కో కార్యదర్శి రేనేసూహే తెలియజేశారు.

ప్రపంచ రాజ్యాలన్నీ ఒక్కరోజు తమ సైనిక వ్యయానికి సరిపడు మొత్తాన్ని నిరక్షరాస్యతా నిర్మూలన కృషికి ఇవ్వాలని ప్రపంచ నిరక్షరాస్యతా నిర్మూలన సమ్మేళనం గత సెప్టెంబరులో జరిగినప్పుడు షా ప్రతిపాదించి ఉన్నాడు.

అప్పటి నుండి ఇప్పటివరకూ మళ్ళీ ఈ ప్రమేయమే లేనందున షా తానే స్వయంగా పూనుకొని విరాళం ప్రకటించాడు.

ప్రతిపక్షాల విజ్ఞప్తుల వాసర్ ఆందోళన

అలెగ్జాండ్రియా, మే 8

అల్జీరియన్ రిపబ్లికు అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్ గతరాత్రి విప్లవ వ్యతిరేకశక్తులను దుయ్యబట్టాడు.

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో గౌరవార్థం నాసర్ గతరాత్రి అలెగ్జాండ్రియాలో విందు చేశాడు.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాల్లో అభివృద్ధి నిరోధకశక్తులు విక్రమిస్తున్నందుకు నాసర్ ఆందోళన వ్యక్తపరుస్తూ ప్రతిపక్షాలన్ని పరాజితంచేసేమార్గం ఆలోచించాలన్నారు.

నేటి నుండి టిటో, నాసర్‌లు ప్రపంచసమస్యలపై సమాలోచనలు సాగించారు.

యుగోస్లావియా అధ్యక్షులు టిటో అల్జీరియా రిపబ్లికులో ఐదురోజుల పర్యటనకయి ఇక్కడికి వచ్చారు. ప్రెసిడెంట్ నాసర్ టిటోకు స్వాగతం చెప్పారు.

పెకింగ్‌లోని భారత దౌత్యాధికారి

పదవీకాలం ముగిసి స్వదేశానికి ప్రయాణం

పెకింగ్, మే 8

గత రెండు సంవత్సరాలుగా పెకింగ్‌లో భారతీయ వ్యవహారాల అధికారిగా ఉంటున్న శ్రీ జె. ఎస్. మెహతా తన పదవీకాలం ముగిసి నందున భారతదేశానికిన్న బైలుదేరారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదం పై ఈయన కొన్నివందల ఆశీపణ పత్రాల్ని స్వీకరించారు. భారత ప్రభుత్వం తరపున అందజేశారు కూడా.

పెకింగ్ దౌత్య సిబ్బందికి చెందిన 100 మంది విమానాశ్రయములో ఆయనకు వీడ్కోలు చెప్పారు.

పశ్చిమ జర్మనీతో భారత వాణిజ్యం పెంపు

రాయబారి శ్రీ బెనర్జీ ఆశాభావం

హానోవర్ (పశ్చిమజర్మనీ), మే 8

పశ్చిమజర్మనీ- భారతదేశాల మధ్యగల 960 మిలియన్ రూపాయల వాణిజ్య వ్యత్యాసాన్ని పూడ్చడము భారత ప్రభుత్వానికి అవసరమని భారతరాయబారి శ్రీ ఎస్. కె. బెనర్జీ అన్నారు.

విన్న ఆయన హానోవర్ పారిశ్రామిక ప్రదర్శనంలో ప్రసంగించారు. ఈ ప్రదర్శనములో 8 దేశాల సంస్థలు 80 దేశాలనుండి వచ్చి పాల్గొన్నాయి.

భారతదేశం నుండి కేంద్ర రెండు హానోవర్ ప్రదర్శనంలో 86 సంస్థలు పాల్గొనగా ఈ సారి 42 సంస్థలుపాల్గొన్నాయి.

మచిలీపట్టణంలో మే డే

మచిలీపట్టణం, మే 8

మొన్న మచిలీపట్టణములో మేడే జరుపబడినది. పట్టణ ప్రధాన వీధులగుండా కార్మిక సంఘాలు పెద్ద ఊరేగింపు తీసి బహిరంగసభను జరిపాయి. ఈసమావేశములో స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకులు మధ్య మరియు దిగువ తరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి సంఘటిత కృషి అవసరమని ప్రసంగించారు.

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ: 10-30 గం:

అశ్వని పిక్చర్స్:

మాయల మారి

కొత్త ప్రింటు

తా: అంజలి, నాగేశ్వరరావు, ముక్కామల, శివరావు.

దర్శకత్వం: వి. శ్రీధర్

రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1.40 మరియు 1.80.

తివారి పరిశ్రమకు పన్నురేటు వరపతి సౌకర్యం

కలకత్తా, మే 8

తివారీల ఎగుమతుల ప్రోత్సాహకానికి పన్నురేటు వరపతిని పొడిగించుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అనవసర పరిశ్రమ వారు ఆహ్వానించారు.

6వ సంయుక్త వారం

ఎ. వి. యర్. మూ.

లారా

శత్రువులు-కత్తులు పంజా

నిర్మాత: రాజేంద్ర కపూర్ దర్శకత్వం: లక్ష్మీదీప్ సినిమాస్

రాయల్, ఆషా

హైదరాబాద్

నటరాజ్- సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-80

—మూవీస్ విడుదల.

నేడే చూడండి నేడే చూడండి

విశ్వశాంతి పిక్చర్స్ సమర్పించు, మంజులా సిండికేట్స్

* యెవరాస్త్రి ? * తెలుగు

తా: బి సరోజాదేవి, ఎస్.వి.రామారావు, దేవ్, పండరీబాయి, నాగేష్, మనోరమ.

నిర్మాత: వి. విశ్వేశ్వరరావు దర్శకత్వం: శంకర్

కమల్- హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-80

రీగల్ (హైదరాబాద్, కైరతాబాద్) మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 2 ఆటలు: 6-15, 9-80

—వాణి రిలీజ్

2వ మహత్తర వారం

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-00, 9-30

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీకు చిన్న తనములో ఇబ్బందిగా తిరగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నశించుటకు బదులు ఈ రోజుల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

వారు విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

వరముల దొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ: 8 గం॥ నుండి 1 గం. సా: 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

16 అంతస్తు పెంట్ మేరిస్‌రోడ్, మనోహర్ థియేటర్ సమీపమున

సికింద్రాబాద్.

సరసమైన ధరలకు

అత్యధునాతనమైన ఎలక్ట్రికల్ పరికరాలు

(క్రాంప్టన్, ఓరియంట్, కాసెల్)

టేబుల్, సీలింగ్, పెడెస్టల్, & క్యాబిన్ పంఖాలు
ఎలక్ట్రికల్ అప్లియన్సెస్ & ఎసెసోరిస్, ఫ్లోరసెంట్ ట్యూబ్స్, ఫిట్టింగ్స్ & బల్బులు, ఐరన్ క్లాడ్ స్విచెస్, స్టార్టర్స్, ఎలక్ట్రిక్ మోటార్ & పంపుసెట్స్

బేజా ఎలక్ట్రికల్స్

5-9-48/12, బషీర్‌బాగ్‌రోడ్,

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ కార్యాలయాల ప్రక్కన,
హైదరాబాద్

(SABA)

చంద్రమండలంమీద నడకకు ప్రత్యేక శిక్షణ

మాస్కో, మే 8

ఖగోళ యాత్రికులు చంద్ర మండలంమీద నడవాలంటే అందుకు వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని సోవియట్ వైద్యవేదికలు అభిప్రాయపడుతున్నారు. రోదసీయాత్రికులు చంద్రమండలంమీద మామూలుగా నడవడముగాక ఐదవుళ గెంతవలసి ఉంటుంది. గురుత్వాకర్షణ తక్కువగా ఉండటమువల్లా, శాంతి అన్న తోట్ల ఒకే విధముగా ఉండకపోవడము వల్లా ఇలా చేయవలసి ఉంటుంది.

భూమండలంమీద నడవడానికి 3-4 మీటర్ల దూరము వరకూ మనకు అగుపడుతూ ఉంటాయి కాని చంద్ర మండలంమీద కనీసము 15మీటర్ల దూరము వరకూ కనబడుతూ ఉంటాయి. అసాధారణమూ, విభిన్నమూ అయిన నెలుగు పరిస్థితులవల్ల ఇలా అగవలసి ఉంటుంది.

కామన్‌వెల్తు దేశాలమధ్య రాజకీయ శరణార్థుల సమస్య

న్యాయశాఖ మంత్రుల సమావేశంలో చర్చ

లండన్, మే 8

ఒక కామన్‌వెల్తు దేశానికి చెందిన రాజకీయ శరణార్థులను మరో దేశం చెంతనే విచారణార్థం తిరిగి పంపించివేయవలసిన అవసరంలేదని, తదనుగుణముగా న్యాయ సూత్రాలలో సూర్పులు తేవాలని కామన్‌వెల్తు దేశాల న్యాయశాఖా మంత్రులు అంగీకరించినట్లు అభిజ్ఞ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఇక్కడ కామన్‌వెల్తు న్యాయశాఖా మంత్రులు జరుపుతున్న సమావేశంలో అనేక అంశాలు చర్చకు వచ్చాయి. కామన్‌వెల్తు సమాఖ్యలో లేని దేశాలకు చెందిన రాజకీయ శరణార్థులపట్ల బ్రిటన్ అవలంబిస్తున్న వైఖరిని కామన్‌వెల్తు దేశాల రాజకీయ శరణార్థులపట్ల కూడా అవలంబించాలని బ్రిటన్ నిర్ణయించింది. 1881 నుండి అమలులో వున్న విదేశీయుల నేరాల చట్టాన్ని కూడా సవరించాలని బ్రిటన్ ప్రభుత్వం యోచిస్తున్నది.

ఘనా, టాంజానియా, ఉగాండా, నియోర్‌లోన్, భారతదేశాలలో అమలులోవున్న చట్టాల ఆధారంగా ఆదేశాలు రాజకీయ శరణార్థులను తిరిగివంపించవలసిన అవసరం లేదు.

ఇంతకు పూర్వం 1968లో వైత్రీరియా పైనికాధికారి ఆంధోని ఎవాహోర్ బ్రిటన్‌లోని రాజకీయ శరణ్యము కోరగా, వైత్రీరియా అతనిపై ఆరోపించిన నేరాల దృష్ట్యా బ్రిటన్ అతన్ని తిరిగి పంపించింది.

అతర్వాత ఇటీవల లండన్‌లోని మాజీ ఘనా హైకమిషనర్ శ్వేనీ అర్మాను విదేశీయుల నేరాల చట్టం కింద అరెస్టు చేశారు. ఘనా నుండి వచ్చిన వారంట్ ప్రకారంగా అతనిపై రెండు నేరాలు మోపబడినాయి.

ప్రస్తుతం కామన్‌వెల్తు దేశాల మధ్య రాజకీయ శరణార్థులను ఏ నేరాలకింద స్వదేశాలకు తిరిగి పంపించవలసి వుంటుంది? అనే అంశం పట్ల న్యాయశాఖామంత్రుల సభ చర్చలు జరుపుతున్నది.

సైకిల్ రిక్షాల డ్రైవర్లు చెల్లించే కిరాయా హెచ్చింపు

మచిలీపట్టణం మే 8

సైకిల్ రిక్షాల యజమానులు రిక్షాలాగే వారిమండి తాము తీసుకొనే కిరాయాలో 25 పైసలు పెంచడంపై ఆక్షేపణను తెలుపుతూ నేటి ఉదయం ఇక వందల రిక్షాలాగు వారు సమ్మె చేశారు. సైకిలు రిక్షాల పైర్లు ఇతర విడి భాగాల ధరలు పెరుగడంవల్ల తాము కిరాయాను పెంచవలసి వచ్చిందని సైకిల్ రిక్షా యజమానులు వాదిస్తున్నారు. సైకిల్ రిక్షాల యజమానులుమరియు డ్రైవర్ల మధ్య సంప్రదింపులు సాగుతున్నాయి.

ఫెర్టిలైజర్ పరిశ్రమకు అమెరికా పెట్టుబడులు

చర్చలకయి ఈనెలలోనే భారతాధికారుల అమెరికా ప్రయాణం

వాషింగ్‌టన్, మే 8

భారత దేశంలో స్థాపించబడే ఫెర్టిలైజర్ కర్మాగారాలకుగాను ఎంత పెట్టుబడి లభించేదీ వివరాలు మాట్లాడుకునేందుకు ఈనెలలోనే భారతాధికారులు అమెరికాకు రానున్నట్లు అమెరికా వాణిజ్యశాఖ ప్రకటించింది.

భారతాధికారులు అమెరికా ఫెర్టిలైజర్ ఉత్పత్తి దారులతో న్యూయార్క్‌లోను ఇతర నగరాల్లోనూ సంప్రదింపులు జరుపుతారట.

అమెరికా నుండి 28న్నర వేలటన్నుల గోధుమ

జూన్ నెలాఖరులోగా రవాణా

వాషింగ్టన్, మే 8

ప్రస్తుతం అమల్లోఉన్న శాంతి ఆహారం పథకం కింద 28500మెట్రిక్ టన్నుల అమెరికా గోధుమను భారతదేశానికి అమెరికా వ్యవసాయ శాఖా కార్యదర్శి పథకానికి అధికారంఇచ్చింది. ఈ గోధుమ విలువ 1.7 మిలియన్ డాలర్లు.

ఈ గోధుమ అమ్మకాన్ని అమెరికా ప్రయివేటు వ్యాపారస్తులు జరుపుతారట. మే 2నుండి జూన్ 30వరకూ ఈ గోధుమ నౌకలకెక్కించి భారత దేశానికిపంపుతారు.

ప్రేమజంట ప్రమాదంలో 2 మంది మృతి

విక్టోరియా. (కాకిల్)

మే 8

ఇక్కడ ఒక ప్రేమజంట వదార్థాల కర్మాగారంలో ప్రేమజంట ప్రమాదం సంభవించి 12 మందికి చనిపోయారు. నుంచి 50 మంది గాయపడ్డారు. సమీపాన ఉన్న మూడు ఇండ్లు ధ్వంసమయ్యాయి.

సమాజ సేవకు అమెచూర్ సంఘాలే అనువైనవి

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి అభిభాషణ

(మా విలేఖరి)

హైదరాబాద్, మే 8

సాంస్కృతిక కార్యక్రమాల రంగంలో విస్తృతాత్మకమైన ప్రయోగాలు జరిపి ప్రయోగాత్మక ప్రదర్శనలివ్వగల అవకాశం అమెచూర్ సంస్థలకే ఎక్కువగా ఉన్నదనీ కేవలం ఆర్థికాంశాలమీద శ్రద్ధను కేంద్రీకరించకుండా అమెచూర్ కళాకారులు కళాసేవ చేస్తే వీలు ఎంతైనా ఉన్నదనీ గత ఆదివారంనాడు రవీంద్ర భారతిలో జరిగిన పద్మశ్రీ కళాప్రదర్శనకు అధ్యక్షత వహించిన రవీంద్ర ఆర్టుపిక్చర్స్ నిర్మాత శ్రీ తమ్మారెడ్డికృష్ణమూర్తి అన్నారు.

లాభ నష్టాలు, వ్యాపార దృష్టి, ప్రజాభిమాన సేకరణవంటి బాధలు ఉండవు కాబట్టి నిత్యనూతన ప్రయోగాలకు అమెచూర్ రంగస్థలమే అనువైనదని ఆయన అన్నారు. వృత్తిరంగస్థలముగాని సినిమాలుగానిఅమెచూర్ రంగస్థలానికి పోటీగా ఉన్న పక్షంలో నూతన ప్రయోగాలకు నూతనకళా విధానాలకు పూనుకొని అమెచూర్ రంగస్థలం సమాజసేవ చేయవచ్చునని ఆయన వివరించారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు నాటక సంస్థల కష్టనష్టాలను వివరిస్తూ ప్రదర్శనలకు తగు ప్రాముఖ్యం రావాలంటే ప్రేక్షక సంఘాలు ఏర్పడాలని సూచించారు. బెంగాల్‌లో ఇటువంటి ప్రేక్షకసంఘాల వ్యవస్థ పనిచేస్తున్నది.

శ్రీ హరినాథ్ కార్యదర్శి నివేదిక సమర్పించారు.

అనంతరం శ్రీ పీసపాటి శేషుబాబు దర్శకత్వంవహించి నటించిన "శారద" (రచన: శ్రీ గన్నిపెట్టి వెంకటేశ్వరరావు) అనే నాటకం ప్రదర్శించబడింది.

శ్రీ పట్టంతానుపిళ్ళై

తిరువేంద్రం చేరిక

తిరువేంద్రం, మే 8

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంతాను పిళ్ళై పత్నీసమేతముగా ఈదయము విమానములో తిరువేంద్రము వచ్చారు. ఆయన వారము దినాలు కేరళలో ఉంటారు

ఆయన రేపు తేదీవరకు తిరువేంద్రములో ఉండి సిమ్మట క్లబ్, ఎర్నాకులం, ఇరింజలకూడా, కొచ్చిన్‌లు సందర్శించిమేరిన హైదరాబాద్ వెళ్తారు

15వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-80

మరియు రోజ్ - శరీనగర్

ప్రభాత్ - ఖమ్మం

8వ సంయుక్త వారం

కొత్త పక్కలో ప్రణయవన్నీ చేశాల చిత్రీకరించిన చిత్రం

వినస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, డేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం:
టి. ప్రకాశరావు

సంగీతం:
శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్

(వర్కింగ్‌పిక్చర్స్), హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలలో అడ్వాన్సుగా టిక్కెట్లు రిజర్వుచేసుకోండి

మరియు ఆలోక్ నిజామాబాద్ శ్రీవిజయ హన్మకొండ

తదుపరి మార్పు:
రీగల్ - లాహూర్
రీగల్ - బారంగాబాద్

ఆలోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

శివ వారం

అనమాన సాహస కృత్యాలతో వినోదాన్నిచ్చే చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117
మిషన్ ఫర్ ఎ కిల్లర్

(పరోక్షానులకు మాత్రమే)

(ఈస్టుమన్‌కలర్, ఫ్రాన్స్‌స్కోప్)

తా: ఫ్రెడిక్ స్టాఫర్డ్.
మైలేన్ డెమాన్‌గెట్,
దర్శకత్వం: ఆంద్రే హునెబెల్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రేక్షకులకు గమనిక

పూర్వపు ఒడంబడిక ప్రకారం యీ చిత్రం నౌరంగ్‌లో 5-5-66 వరకు నడుస్తుంది. తరువాత 6-5-66 నుండి ఆలోక్ హైదరాబాద్‌లో ప్రదర్శించబడును.

-విజయ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయభవుడు పోశ్వరిపిక్చర్స్ వారి

నవరాత్రి

జ్ఞానపీఠ సుబ్బారావు

బసంత్ హైదరాబాద్ | అలంకార్ నిజాం | రామా వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

ప్రతిఆట ప్రేక్షకులచే కిక్కిరిసిపోవుచున్నది

ఒక మహత్తర నవలను మహోజ్జ్వల చిత్రముగా చిత్రీకరించబడింది

నవకేతన్ ఇంటర్నేషనల్స్:

* గైడ *

(న్యూయార్క్‌లో పాసెస్ కాబడి ప్రింట్లు తయారు చేయబడినవి)

Navketan International's

Guide

PRINTED & PROCESSED IN NEW YORK

PRODUCED BY DEV ANAND | DIRECTED BY VIJAY ANAND | MUSIC BY S. D. BURMAN | PHOTOGRAPHY BY FALI MISTRY

నిర్మాత: దేవానంద్ | దర్శకత్వం: విజయానంద్ | సంగీతం: ఎస్. డి. బర్మన్

తా: దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, లీలాచిట్నీస్, జాగిర్‌దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులగాడి.

ప్యాలెస్ (హైదరాబాద్) | అజంతా (నిజాం)

రోజు 4 ఆటలు: 11-0, 2-30, 6-0, 9-30.

నిరాశపొందక ముందుగా రెండు ఉన్నత తరగతులను రిజర్వు చేసుకొనండి

ప్యాలెస్: ఉ: 12-30 నుండి 1-30 గం. వరకు మరియు సా: 4-0 నుండి 6-0 గం: వరకు.

అజంతా: ఉ: 10-00 నుండి 1-00 గం: వరకు మరియు సా: 4-0 నుండి 6-0 గం. వరకు.

జాంప్లి మెంటరీలు చెల్లవేరవు

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

అన్ని కాలాల్లోనూ విరామమెరుగక జరుగుతున్న పని

వానవచ్చినా, వెండవచ్చినా, రాత్రయినా, పగలయినా బ్యామ్‌లాల్ తనపని తాను చేస్తూనే వున్నాడు కాని, పేపులో ఏముందిః మన బ్యామ్‌లాల్ అంటే తంతి తపాలా శాఖలో అహోరాత్రాలు పనిచేస్తున్న 4½ లక్షలమందిలో ఒకడై వుండవచ్చు. అతను పోస్టుమాన్‌గా కాని, టెలిగ్రాఫ్ మాన్, లైన్ మాన్, రైల్వే మెయిల్ సర్వీసు సార్టర్, టెలిఫోన్ ఆపరేటర్, టెలిగ్రాఫిస్టు లేక గుమాస్తాగాకాని పనిచేస్తూ వుండవచ్చు.

భారత తంతి తపాలా శాఖ 97,000 పోస్టు ఆఫీసులు, 8,500 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 2,500 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు (దేశం మొత్తం మీద 8 లక్షలకు పైగా టెలిఫోనులున్నాయి) మున్నగు వాటిద్వారా దేశానికి సేవచేస్తుంది. పైనుదిన కార్యకలాపాలను అంచనావేస్తే రోజూ సుమారు 180 లక్షల తపాలా వస్తువులు, అట్వాతా 1.5 లక్షల టెలిగ్రాములు, 2 లక్షల ట్రంక్‌కాల్స్ నిర్వహిం దబడుతున్నాయి. ఇంకా అనేక విధాలుగాకూడా దేశానికి సేవచేస్తుంది.

రోజూ చేస్తూన్నపనే అయినా, బ్యామ్‌లాల్ తన పనిని బహు జాగ్రత్తగా చేస్తాడు. శక్తి సామర్థ్యాలను వినియోగించి పనిచేయడానికి అతనికి మంచి శిక్షణ ఇవ్వబడింది. అయితే, మీ సహకార సుహృద్భావాలు కూడా అతనికి లభిస్తే అతను మరింత దీక్షతో మీకు సేవచేయగలడు.

మీకు ఇంకా బాగా సేవ చేయడానికి మాకు సహాయపడండి

తంతి తపాలా శాఖ



కొత్త టైరా
టివియస్ రబ్బరా?

ఏమో యజమానికే తెలియాలి.

టివియస్ ఇండియాలో క్రెడిట్ కేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (మద్రాస్)

కోయంబత్తూరు చెరకు పరిశోధన సంస్థ

ఇండియా, అమెరికా రైతులకు లాభకరమైన కృషి

మద్రాసు, మే 8

కోయంబత్తూరులో ఆరుపుతున్న చెరకు పరిశోధన కృషి, ఇండియా, అమెరికా దేశాల రైతులకు యెంతో ఉపయోగమైనది.

పరిశోధన కృషిలో ప్రపంచ ప్రాశస్త్యం గడించిన కోయంబత్తూరుచెరకు పరిశోధన సంస్థ (సుగర్ కేన్ బ్రీడింగ్ ఇన్‌స్టిట్యూట్) ప్రస్తుతము అమెరికా సహాయంతో ఒక పరిశోధన పథకము చేపట్టింది. ఈ రెండు దేశాలలో చెరకు పరిశ్రమ వృద్ధి తగిన రకాల చెరకును పరిశోధనలో రూపొందిస్తారు. ఇరువర లో ఈ సంస్థ అనేక మేలు మిశ్రమ చెరకు విత్తనాలు రూపొందించింది.

ఇండియాలో పంజాబు ఉత్తర ప్రదేశ్‌లలోనూ, అమెరికాలో లూజియానా, ఫ్లారిడా ప్రాంతాలలోనూ ఒకే రకమయిన పరిస్థితులలో చెరకు పంట పండిస్తున్నారు. అమెరికాలో ఇది చెరకు హెచ్చుగా పండే ప్రాంతాలు.

ఈ కోయంబత్తూరు సంస్థ 1963 అక్టోబరులో ఒక కొత్త పథకం ప్రారంభించింది. ఇండియాలో, అమెరికాలో కాగా పంటలిచ్చే చెరకు రకాలు రెండింటిని కలిపి ఒక మిశ్రమ రకము రూపొందించటం ఆ పథక లక్ష్యము ఈ రకాలు సఫారం. ప్రాంతేరియం అనుకూల పరిస్థితులకు చాలవరకు తట్టుకోగలవు వీటి నుండి ఒకమిశ్రమ విత్తనం కృషి కి వారు ప్రయత్నిస్తున్నారు

తెగుళ్లకూ, వ్యాధులకూ తట్టుకోగల ఒక కొత్త చెరకు 'జరంప్లాంట్' ను రూపొందించటానికి ఈ కొత్త పథకము ప్రకారం కృషి చేస్తారు. అది చెరకు పంట అనుకూల పరిసర, పరిస్థితులకు తట్టుకొనగలిగేలా చేస్తుంది.

ఈ కోయంబత్తూరు సంస్థవారు అమెరికా వ్యవసాయ శాఖతో కలిసి అయిదేళ్ళు ఈపరిశోధన సాగిస్తారు. పి.ఎల్ 480 నిధులనుండి దీనికి అమెరికా ప్రభుత్వము విరాళమిచ్చింది. ఈ పథకానికి 15 లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేశారు.

ఈకోయంబత్తూరు సంస్థలో కొన్ని ఇండియన్ అమెరికన్ చెరకు రకాలు సంకర పరచి తెగుళ్ళకు తలవంచని మిశ్రమవిత్తనం సృష్టించటానికి కృషి చేస్తారు శీతల బాధాపరణానికి అనావృష్టి పరిస్థితులకు తట్టుకోగల శక్తి ఈకొత్త విత్తనానికి ఉంటుంది.

ఈ పరిశోధన కృషిలో ఈ సంస్థ పాలఘాట్, కార్నాల్ (పంజాబ్) లలోని తన ఉప కేంద్రాలలో సంబంధాలు పెట్టుకొంటుంది.

కన్నమూరు (కేరళ) లో ఈ సంస్థ ఒక కేంద్రాన్ని నిర్వహిస్తున్నది, ఈ కేంద్రం ప్రపంచంలో చెరకు రకాలన్నిటిని సేకరిస్తుంది. అమెరికా కెనాల్ పాయింట్ (ఫ్లారిడా) అనే చోట కూడా ఇటువంటి కేంద్రం ఒకటి ఉన్నది: ఈరెండు కేంద్రాలు ఒకదాని కొకటి తమ వద్దఉన్న చెరకు రకాలు పంపుకొంటూ ఉంటాయి. ఆవిధంగా ప్రపంచంలో అతి అధునిక మైన చెరకు రకాలను సేకరిస్తుంటాయి.

గత రెండు సంవత్సరాలలో 100 రకాల మిశ్రమవిత్తనాలు రూపొందించారు.

50 వేల వారు మొక్కలు పెంచి తెగుళ్ళకు, చలిగాడ్పులకు ఎంతవరకు తట్టుకోగలవో పరీక్షించి చూచారు. ఈ పరీక్షించటంలో ఇక్కడ కోయంబత్తూరులోనూ, అక్కడ అమెరికాలోనూ వ్యవసాయ శాస్త్రజ్ఞులు రూపొందించిన పద్ధతులను అనుసరించారు.

ఈపథకం కింద ఇంతవరకు జాగ్రత్తగా మిశ్రమపరిచే పద్ధతుల ద్వారా 80 రకాలవిత్తనాలు తయారుచేశారు. తెగుళ్లు, చలిగాడ్పుల వలన దెబ్బతినని రకాలివి. వీటిని అమెరికా వ్యవసాయ శాఖకు పంపారు. కెనాల్ పాయింటు వద్ద వీటిని మళ్ళీ మిశ్రమ విత్తనము తయారు చేయటానికి వినియోగిస్తారు.

ఈపథకము 1968లో పూర్తి అవుతుంది. అప్పటికి వీరు నూరు మూలరకాల చెరకు విత్తనాలు రూపొందించగల మనుకొంటున్నారు. ఇండియాలోను, అమెరికాలోను చెరకు పంట వృద్ధికి అని తోడ్పడతాయి.

కోయంబత్తూరు సంస్థ డైరెక్టరు డా॥ కె తుల్జారామ్ రావు ఈపథకము గురించి ఇట్లా చెప్పారు। "విజ్ఞాన శాస్త్ర రంగములో అంతర్జాతీయ సహకారానికి ఇది మరొక ఉదాహరణ. దీని ఫలితాలు ఇండియా, అమెరికా లకేకాక, ప్రపంచములో చెరకు పంట పండించే దేశాలన్నిటికి ఉపయోగ పడతాయి"

ఇండియాలో చెరకు పంట పండించే విస్తీర్ణములో 95శాతములో కోయంబత్తూరు విత్తనాలే వినియోగిస్తున్నారని, వీటిలో కొన్నిరకాల విత్తనాలను దాదాపు 22దేశాలలో ఉపయోగిస్తున్నారనీ డా॥ రావు చెప్పారు.

ప్రపంచానికి లండన్ నగరం చేస్తున్న సేవ

ఐరోపా దేశాలన్నింటిలోనూ పెద్ద పైప్‌లైన్ నిర్మాణానికి కావలసిన డబ్బు, వార్సేలో కొత్త అల్యూమినియమ్ కర్మాగారం నిర్మాణానికి కావలసిన డబ్బు సంతరించడం వంటివి ఇటీవలి కాలములో లండన్ నగరం సహాయపడిన ప్రాజెక్టులలో కొన్ని.

కొన్నిసందర్భాలలో లండన్ బ్యాంకులు సాంకేతిక నైపుణ్యాన్ని అందజేసినవి మరికొన్ని సందర్భాలలో డబ్బు అందజేసినవి. ప్రపంచములో పాలాదేశాల కోసం డబ్బు సంతరించే కార్యక్రమం ప్రారంభమయితే లండన్ నగరములోని బ్యాంకులు అందులో విధిగా పాల్గొంటవి.

బ్రిటన్ బంగారం నిలవలు ఇదివరకంత యెక్కువగా లేవు యిప్పుడు. అయినప్పటికీ యితర దేశాలకు అవసరమయ్యే డబ్బు సంతరించే కార్యక్రమాన్ని లండన్ నగరం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నది. తద్వారా బ్రిటన్‌కు కొంత విదేశీ ద్రవ్యంసంపాదించి పెడుతున్నది.

లండన్ నగరం యీపని వివిధముగా చేస్తున్నది పైన పేర్కొనిన ఉదాహరణలు కొంత వివరించుతవి ప్రెస్టీజ్ నుంచి ఐవేరియన్ మాచెస్టర్ కర్మాగారాలకు పెట్రోల్‌ను చేరవేసే గొట్టాల నిర్మాణానికి కావలసిన డబ్బును లండన్ బ్యాంకులూ, ఐరోపా బ్యాంకులూ కలిసి సప్లయిచేసినవి.

స్టాటెంజర్ చేరువలో పా,000,00,000ల అల్యూమినియం కర్మాగారాన్ని నిర్మించే పని పంపిణీ పద్ధతిలోనే జరిగినది. లజార్డు బ్రదర్స్ వాయకశ్వాన లండన్‌లోని అయిదు క్లియరింగ్ బ్యాంకులు దీర్ఘకాలిక పెట్టుబడిని సమకూర్చినవి. మిగతా డాలర్లను హామ్‌బ్రాస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ అమెరికా సమకూర్చినవి. ఈరెండు సందర్భాలలోనూ ఒకవంతయిన తక్కువంతా లండన్ నగరం స్వయంగా లభింప చేయలేకపోయినది, కాని సాంకేతిక నైపుణ్యం చాలా లభింపజేసినది.

ప్రపంచ ఆర్థిక వ్యవహారాలను గురించిన తమ యీ పరిజ్ఞానాన్ని వినియోగించుకుని లండన్ బ్యాంకులు ప్రపంచములో ఒక ప్రాంతానికి కావలసిన డబ్బును మరొక ప్రాంతములో అగ్గువగా సేకరించే పద్ధతిని ఇటీవలి సంవత్సరాలలో ప్రారంభించినవి. అవసరాన్ని బట్టియూహించినపద్ధతి ఇది.

19వ శతాబ్దములో పారిశ్రామిక విప్లవాన్ని ప్రారంభించినప్పుడు బ్రిటన్ కున్న ఆదాయం ఇప్పుడులేదు అయితే పరోక్షముగా యెక్కడ అప్పుగా డబ్బు తీసుకు రావలసినదీ, ఎక్కడ అప్పుగా డబ్బు యివ్వవలసినదీ బ్రిటన్ పెట్టుబడి మార్కెట్ కు తెలుసు. కనుకనే లండన్‌లో డాలర్ బాండ్లు ఇటీవల ప్రారంభమయినవి.

ఈ విధముగా డాలర్ బాండ్లను జారీచేసే, అసలే అంతంత మాత్రంగా ఉన్న బ్రిటన్ బంగారంనిలవలకు చెప్పి తగులు తుందేమోనని కొంతకాలము భయపడినారు. కాని డాలర్ నిలవలు యెక్కువగా నున్న విదేశాలకు ఈ బాండ్లలో నూటికి 95 వంతులు అమ్మడం ద్వారా స్టెర్లింగ్ నిలవలకు చెరుపు జరుగకుండా లండన్ బ్యాంకులు ఈ బాండ్లను జారీ చేయడం మాత్రము కాక కొంత విదేశీ ద్రవ్యం కూడా సంపాదించ గలిగినవి.

అవగా అవసర పరిస్థితిని ప్రయోజనకరముగా ఉపయోగించు కొనడం జరిగినది.

అవసర వస్తువులను కొనడములో కూడా బ్రిటిష్ వ్యాపారస్థులకు మాత్రమే కాక విదేశీ వ్యాపారస్థులకు కూడా లండన్ నగరం సహాయ పడుతున్నది ఇందుకు సంబంధించిన సంస్థల కార్యాలయాలు లెడెన్‌హాల్ స్ట్రీట్‌లో వున్నవి- లండన్ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలన్నీ యీ ప్రాంతము లోనే. వివిధదేశాలలో వీటి శాఖలు 4,000 కాగా కార్యాలయాలు పని చేస్తున్నవి. అంతేకాదు. యీ ప్రాంతంలోనే వందవిదేశీ బ్యాంకుల కార్యాలయాలున్నవి- ఈవిధంగా యిన్ని ఆర్థిక సంస్థలు లండన్ నగరములో ఉండడం మిగతా ఆర్థిక కేంద్రాలలో వేటికీ లేనట్టి సౌకర్యం లండన్‌కు సమకూరుతున్నది.

లండన్‌నగరం నుంచి కామన్వెల్తు దేశాలలో లేదా ఉత్తర, దక్షిణ అమెరికాలలో, మధ్య ప్రాచ్యంలో, దూర ప్రాచ్యంలో, ఇనుపతెర వెనుక దేశాలలో వాణిజ్యం చేసే పార్టీలు ఉన్నవి.

మాస్కో నరోద్నీ బ్యాంక్ లండన్‌లో వ్యాపారం అధికాధికంగా జరిగే బ్యాంకులలో ఒకటి- తన కరెన్సీలో గణనీయమయిన భాగాన్ని లండన్‌లో స్టెర్లింగ్ రూపములో సోవియటు యూనియన్ అట్టిపెట్టడం సహజముగానే వున్నది. అట్లా వుండడములో సోవియటు రష్యాకే ప్రయోజనం. ఈ డిపాజిట్లమీద ఆదాయం వస్తుంది- అంతేకాదు అవసర వస్తువులను కొని ఇమ్పోర్ట్ చెయ్యడానికి కూడా వీటిని ఉపయోగించ వచ్చు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గురించి ఈ విధముగా శ్రద్ధవహిస్తున్న ఫలితంగా లండన్ బ్యాంకులు బ్రిటిష్ పరిశ్రమల అవసరాలను నిర్లక్ష్యం చేయడము జరుగలేదు. దేశములోని పరిశ్రమల అవసరాలను పెద్దపెద్ద క్లియరింగ్ బ్యాంకులు సంతరించి పెడుతున్నప్పటికీ, నాడిజ్ బ్యాంకులు కూడా ఈ విషయమై శ్రద్ధవహించడం ఇటీవల ప్రారంభ మయినది.

దేశములో డబ్బు అవసరమయిన వారి కంటే విదేశాల అవసరాలకు లండన్‌నగరం అధిక సౌకర్యాలిస్తుందని ఆరోపణ ఇక నిలవదు విదేశాలకు సహాయ పడడము ద్వారా కొంత డబ్బు సంపాదించే వీలుంటే సంపాదిస్తుంది లండన్ నగరం- కాని దేశములోని పనిచేస్తున్న పరిశ్రమల అవసరాలనుమాత్రం నిర్లక్ష్యం చేయడం లేదని గత పదిహేనవత్సరాలలో జరిగిన అనేక మార్పులు ఈ సంగతిని ఋజువు చేస్తున్నవి.



హైదరాబాదు-ఎ

గురువారం మే 5

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆం॥వా॥ 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి, 7-00 తె॥వా॥ 7-15 విజయవాడ వలె, 7-45 లలిత సంగీతం: వి. ఇందిరా రంగారావు, 8-00 ఆం॥వా॥ 8-15 హిం॥వా॥ 8-30 విజయవాడ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు(ఉర్దూ). 1-30 ఆం॥వా॥ 1-40 చిత్రసీమ, 1-50 తె॥వా॥ 2-00 సుగం సంగీత 2-10 ఉ॥వా॥ 2-20 ఎస్. వి పాటస్కర్: వయొలిన్.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 5-50 విజయవాడ వలె, 6-00 ఆం॥వా॥ 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె॥వా॥ 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 చతురంగం: 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియోన్యూస్‌రీల్, 8-40 ఎస్. వి. పాటస్కర్: వయొలిన్, 8-50 టుడేఇన్ పార్లమెంట్ 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 ఆం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 సాంఘిక సత్యమూర్తి: వయొలిన్ 10-00 వహీద్‌హుస్సేన్ ఖాన్: ఖయాల్, 10-30 ఆం॥వా॥, 10-35 జనగణమన.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 1-00 సాంఘిక సత్యమూర్తి: వయొలిన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 గానమధ, 2-30 హైదరాబాద్ ఎ వలె.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్ 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆం॥వా॥ 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య సంగీతం, 7-00 తె॥వా॥, 7-15 ముప్పవరపు పద్మావతి, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 అట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం,

భూటాన్‌కు భారత్ సహాయ పథకం

న్యూఢిల్లీ, మే 8

హిమాలయ పర్వత శ్రేణులలో రోడ్డు రవాణా సౌకర్యాలు సరిగా లేక పలు రకాల ఇబ్బందులకు లోనవుతున్న భూటాన్‌కు సహాయాన్నందించటానికి భారత ప్రభుత్వము నిశ్చయించింది.

ఈసహాయ ప్రణాళిక కింద భారత సాంకేతిక నిపుణుల బృందము మొకటి త్వరలోనే భూటాన్ చేరి, ప్రస్తుతమున్న కొద్ది రహదారులను విశాలము చేయటానికి కొత్త రహదారులనునిర్మించటానికిగల అవకాశాల్ని పరిశీలించుతారు,

(యు. పి యస్)

ఏకమామిడి గ్రామములో మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం

విశాఖపాట్నం, మే 8

ఏకమామిడి గ్రామములో ఇటీవల మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం సంబాయత్ సమితి అధ్యక్షులు శ్రీ ఎ-లాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.

స్థానిక నాయకులు శ్రీ సిద్దన్న పాలోజీలు ప్రసంగిస్తూ ప్రజలు సమితితో సహకరించాలని కోరారు.

ఆ తరువాత స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ యమ్. ఎ. కె. ఫాసిల్, శ్రీ లాల్ రెడ్డి కూడా ఉపన్యసించారు.

....

చిత్రకారుడు శ్రీ చాపలి నాగేశ్వర రావు మృతి

తెనాలి, మే 8

ప్రఖ్యాతచిత్రకారుడు శ్రీ చాపలి నాగేశ్వరరావు నిన్న ఉదయం తెనాలిలోని తమ స్వంత భవనములో చనిపోయారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

శ్రీ చాపలి నాగేశ్వరరావు కొన్ని సంవత్సరాలుగా బొంబాయిలోఉంటున్నారు. ఆయన ప్రముఖ నాయకులందరి చిత్రపటాలూ రచించారు. శివప్రసాద్ చిత్ర పట రచనలో శ్రీ నాగేశ్వరరావు సిద్ధహస్తులు.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ముప్పవరపువెంకటావతి, 1-30 ఆం॥వా॥, 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి, 5-50 బాలవిహార్ 6-00 ఆం॥వా॥, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6 30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా॥, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 చతురంగం రూపకము, 7-45 రాగం, తానం, పల్లవి: నేదునూరి కృష్ణమూర్తి. 8-00 రేడియోన్యూస్‌రీల్. 8-40 చిత్రతరంగిణి, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం॥వా॥, 9-15 ఫోకస్ 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము. 10-15 సంగీత రూపకములనుండి పాటలు ప్రక్షేపము, 10-30 ఆం॥వా॥, 10-35 జనగణమన.

పాయిగా ఖుర్షీద్‌జా ఆస్తుల వేలం

దిల్దారున్నిసాబేగం బెక్సెస్ హిమాయత్ నవాజ్‌జంగ్ తదితరులు సి. ఎస్ నెం. 14 ఆఫ్ 1958 లో కమీషనర్ ద్వారా హైకోర్టు ఉత్తర్వు ప్రకారం

ఇమిస్తాన్‌పూర్ (గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ వద్ద) 8-5-1966 ఆదివారం ఉ॥ 10-0 గంటలకు.

4 పక్కా నిర్మాణపు ఇండ్లు నెంబర్లు 1-7-14, 15 & 29 & 188 వివిధ ప్రాంతములలోనివి మరియు 2861 చ. గజములు 2695 చ. గజముల వైశాల్యం గల రెండు ప్లాట్లు.

ఆదేరోజు సా॥ 4-0 గంటలకు

పక్కా నిర్మాణపు ఇల్లు నెం. C-8-1040 పాగాంగ్‌లో దిబాన్‌ఖానా, తిలోఖానా ఖుర్షీద్‌జా అను పేరుగలది, వేలం వేయబడును.

వివరములు గల కరపత్రములు పంచబడుచున్నవి.

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దిబాన్ దేవిడి, హైదరాబాద్-2. ఆం. ప్ర.

ఫోన్: 44111.

6-5-66 శుక్రవారం మ॥ 12-00కు గొప్ప విడుదల

ఒలంపిక్ పందెములలో పాల్గొన్న ప్రముఖ ఛాంపియన్లు రాజగోపాల్ రావు, ఈశ్వరరావు మొదలగు వారిని చూడవచ్చును మహాభారత గాథనుచూచి ఆనందించండి

కమల్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

కమల్‌లో మాత్రమే ఆటల సమయం:

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

మరియు శ్రీ నివాస్-వరంగల్

6-5-66 (శుక్ర) ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

మీ సీట్లు బుక్ చేసుకొనుటకై వరుసలో చేరండి

తే. ప్రొడక్షన్స్:

"దిల్ దియా దర్ద్ లియా"

(ఈస్ట్‌మన్ కలర్)

తా॥ దిలీప్‌కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యాము, వజీర్, రాణి, ఎస్. నజీర్, నప్పు, దులారి, జానీవాకర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్ — సంగీతం: నౌషాద్ — పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్ ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

ఆషా హైదరాబాద్ శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

ప్యారడైజ్ సికింద్రాబాద్ ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-30, 9-30

నిరాశపొందక ముందుగా రెండు ఉన్నత తరగతులకు రిజర్వు చేసుకొనండి

అన్ని థియేటర్లలో ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం॥ మరియు సా॥ 4-00 నుండి 6-00 గం॥ వరకు

సికింద్రాబాద్ లయన్స్ క్లబ్

వారు తమ సర్వీసుల సహాయార్థం 5-5-66 రాత్రి 9-15 గం. నౌరంగ్‌లో "దిల్ దియా దర్ద్ లియా" చిత్రపు చాత్యత్ర ప్రదర్శనం సమర్పించుచున్నారు.

రేట్లు. రు. 7/- 5/- 3/-

మరియు స్టేట్-వరంగల్ రమేష్-నిజామాబాద్

—విజయ రిలీజ్

100% Waterproof
TARPAULINS
and CANVAS
GANGJI DAMJI & Co.
TALPATRIWALA
34/36, Veer Vithal Chandan St., Masjid Bunder Road., Bombay-3 Tel: 326952 Grams: 'Polin cover'

జంటనగరాలలో రేపు ఉ॥ 11-00 గంటల ఆటతో ప్రారంభం

ఎన్నాళ్ళ కెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం

తెలుగులో హాస్య ప్రధానచిత్రాలు చాలా తక్కువ ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం ఆంధ్రులనందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య ప్రధాన సాంఘిక చిత్రం

శ్రీ పద్మనాభం సమర్పించు, నటించు

రేఖా మురళీ అర్పు:

"పొట్టి ప్లీడరు" (తెలుగు)

తా॥ శోభనబాబు, గీతాంజలి, పద్మనాభం, వాణిశ్రీ, రమణారెడ్డి, పేకేటి శివరాం, బాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ జాగయ్య.

దర్శకత్వం: కె. హేమాంబరధర రావు — నిర్మాత: వి. పురుషోత్తమ్ — సంగీతం: కె. కోదండపాణి — రచన: తమిడిపాటి రాధాకృష్ణ

ప్రభాత్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

—వాణి రిలీజ్

Edited printed and published by M. Narsimha Reddy M. A. for the Golkonda publications, Ltd
At the Golkonda printing works Hyderabad (A.P.)